భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 28.0
కనిష్ఠం : 18.0

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
7
సోమవారం 1 జనవరి 2024



భీమవరంలో రంగుల అమ్మకాలు

కొత్తగా..సరికొత్తగా

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఎన్నో ఆశలు.. మరెన్నో ఆకాంక్షలు. గతేడాది అనుభవాలను నెమరేస్తూ.. చేదు జ్ఞాపకాలను చెరిపేస్తూ నూతన సంవత్సరంలో అడుగెడుతున్న వేళ సరికొత్త ఆలోచనలు.. మరెన్నో ఊసులు. ఈ ఏడాది రాజకీయ జాతక చక్రం తిప్ప బోతోంది. ఎవరి జాతకాలు తల్లకిందులవుతాయో.. మరెవరి జాతకాలు అదృష్టంతో లిఖించబడతాయో ? అష్టకష్టాల కోర్చిన జనం ఇచ్చే తీర్పేంటి ? అందరికీ గుప్పెడన్నం పెట్టే రైతన్న ఏడాది పొడవునా సజావుగా సాగు చేయబోతున్నారా ? ఇప్పటికే పట్టరాని ఆగ్రహంతో ఉన్న కుర్రకారు ఉపాధి ఆశల సౌధాన్ని అందుకుంటారా..? మహారాణుల్లా చలామణి అయ్యే ఆడపడుచుల ఆలోచనల్లో మార్పులు, చేర్పులు ఉండ బోతున్నాయా ? ధరవరలు దిగొస్తాయా ? ఇవన్నీ ఆలోచనలే. ముంచుకొస్తున్న మహమ్మారి కరోనాను జయించే దిశగా నూతన సంవత్సరం వేళ అందరి ఎదుట సరికొత్త సవాల్.

ఎన్నో జ్ఞాపకాలు..ఎన్నెన్నో అనుభవాలు

పాత ఏడాది గడిచిపోయింది. అనేక జ్ఞాపకాలు మిగిల్చిపోయింది. ఎంతమందో కష్టాల కోర్చారు.. మరెంత మందో అసువులు బాశారు.. చేలల్లోనే రైతన్న నేలకొరిగాడు.. పెరిగిన ధరలు మధ్య తరగతిని ముప్పేట ముంచాయి. మూడొంతులు రాజకీయ వరసే సాగింది. కేసు అంటే మచ్చుకైనా తెలియని వారిపై హత్యాప్రయత్నాల నమోదు. ఇంటి స్థలం దగ్గర నుంచి సాగుచేసే చేను వరకు వివాదాలమయం. అధికారపక్షం లెక్కలేనితనం. జనం అన్ని పార్టీల హామీలు చూశారు, వాగ్దానాలు విన్నారు. గతుకులు, గుంతలు రోడ్లలో ప్రాణాలు కోల్పోయినవారెందరో. సహనం కోల్పోయి సర్కారు పైనే ఉద్యోగుల దండయాత్రలు. పిడికిలి బిగించిన కార్మికులు. మూతపడిన పరిశ్రమలు. పడకేసిన పథకాలు. గడిచిన ఏడాదిలో దళారీలదే రాజ్యం. పైసా పెట్టుబడి లేకుండా లక్షలు వెనుకేశారు. పాదర్శకమంటూనే పైసలు లేకుండా పనులు జరగలేదు. బటన్ నొక్కుడు మాయలో పడి పేద జనం కొత్త సినిమా చూశారు. ముఖ్యుల సభల్లో సిత్రాలు చూశారు. మాయమాటలు ఆలకించారు. ఇదంతా గడిచిన రోజుల్లో నిలిచిన అనుభవాలు.

ఎన్నికల నామ సంవత్సరం



కొత్త ఏడాది ఆరంభం కానుంది. గతేడాది అనుభవాలు నెమరేసుకుంటూ ముందుకెళ్లే మార్గం కోసం ఆలోచనలకు పదును పెడుతున్నారందరూ. గడిచిన సంవత్సరం సగం రోజులు రాజకీయ కక్షలు, చర్చలతోనే సరిపోయింది. ఈ ఏడాది రెండో త్రైమాసికం లోపు సాధారణ ఎన్నికలు రాబోతున్నాయి. పాలకులకు అగ్ని పరీక్ష పెట్టబోతుంది. సవాళ్లు, ప్రతిసవాళ్ల మధ్య చివరి అంకానికి నూతన ఏడాదే ఒక మైలురాయి కాబోతుంది. ఇప్పటివరకు అధికారం ఒలకబోసినవారినే ఎన్నుకుంటారో.. మార్పు కోరి కొత్త ముఖానికి కిరీటాన్ని పెట్టబోతున్నారో మరికొద్ది నెలల్లోనే తేలనుంది. ఆయా పార్టీలు విసిరే తాయిలాల కోసం ఇప్పటి నుంచే ఎదురు చూసేది కొంతమంది అయితే మరికొంత మంది ఓటు రూపంలో నిగ్గు తేల్చేయాలనుకుంటున్నారు.



పాత ఏడాదికి బైబై

నూతన ఏడాదికి ఆశలతో స్వాగతం

ఎన్నికల నామ సంవత్సరమిది

జాతకాలు తేల్చేది ఈ ఏడాదే

సరికొత్త బాట వైపుగా యువత, మహిళలు

ఆశలు, ఆకాంక్షలకు ఇదే సరికొత్త వేదిక

కొత్త ఏడాది తమకంతా కలిసి వస్తుందని, పార్టీలో కోపతాపాలు చల్లారతాయని, ప్రజలు తమకే దీవెనలు అందిస్తారని కోటి ఆశలతో.. కోట్ల కొద్ది ధనం వెదజల్లేందుకు అధికార పక్షం వైసీపీ అంతా సిద్ధం చేసుకుంది. అక్రమ కేసులతో విసిగిపోయి, వేధింపులు, ఒత్తిళ్ల నుంచి బయట పడాలని, స్వేచ్ఛా జీవితం కావాలనుకునే వారంతా ఉప్పెనలా తమకు మద్దతు ఇవ్వబోతున్నారని తెలుగుదేశం- జనసేన ఆశల్లో ఉన్నాయి. మహిళలు, యువత, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, అనేక సామాజిక వర్గాల్లో తమకు అనుకూలత, సానుకూల గాలులు వీస్తున్నాయని, మండు వేసవి నాటికి రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మార్చినట్టే ఈ గాలులన్నీ తమవైపు చల్లని గెలుపు గాలులు వీస్తాయని ఇరు పార్టీలకు చెందిన వారంతా ఎంతో ఆశతో ఉన్నారు. ఇంతకాలం ప్రజల కోసం కష్టపడ్డాం, ఉద్యమాల్లో భాగస్వాములయ్యాం, అనేక మందిని కోల్పోయాం, తాము కూడా బరిలోకి దిగి ప్రజా మద్దతు కూడగట్టుకుంటామనే భావనలో వామపక్షాలు ఉన్నాయి. ఎటు తిరిగి మార్పులు, చేర్పులు కారణంగా కొత్త ఏడాది కాంగ్రెస్‌కు సరికొత్త ఊపిరినే ఇచ్చింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో పార్టీ పూర్తిగా చతికిలపడిన తరుణంలో కొత్త ఏడాది తమకు కలిసొస్తుందని, తాము మిగతా ప్రాధాన పార్టీల మాదిరిగానే తమ గ్రాఫ్ పెంచుకోబోతున్నామనే ఆశ లోకంలో కాంగ్రెస్ తేలియాడుతోంది. వివిధ రాష్ట్రాల్లో తిరుగులేని విజయాలను అందుకుంటున్న తాము ఈసారి ఏపీలోను కాషాయం ఎగరేస్తామన్న ఆశలు.. ఎత్తులు, పొత్తులు.. మధ్య భారతీయ జనతా పార్టీ లెక్కలతో మునిగి తేలుతోంది. ప్రత్యేకించి జనం కొత్త ఏడాది సరికొత్త లెక్కలు తేల్చేందుకు సంసిద్ధమవుతున్నారు.

అందరికి కలిసొచ్చేనా..

కొత్త అడుగులు.. కొత్త ఆశలు. వీటి నడుమ మధ్య తరగతి బడ్జెట్‌లో తరుగుదల, ఎదుగుదల. తగ్గట్టుగానే కుటుంబాల వారీగా అనేక కలలు. పెరుగుతున్న ఆశలతోపాటు తాము సుఖంగా జీవిస్తే అదే పదివేలు అన్నట్టుగా మధ్యతరగతి. ప్రభుత్వం ఇచ్చే కిలో రెండు రూపాయల బియ్యంను తినలేక, మార్కెట్‌లో 60 నుంచి 70 రూపాయలు పెట్టి సన్న బియ్యాన్ని కొనలేక ఇప్పటివరకు తికమక. రోజువారి బడ్జెట్‌ను మార్కెట్లు చిన్నాభిన్నం చేశాయి. ఈ కష్టకాలం కొత్త ఏడాదిలో తీరబోతుందనే నమ్మకంతో వీరంతా ఉన్నారు. కావాల్సినవి సబ్సిడీలు కానేకాదు.. నిఖార్సైన రోజువారీ విధానమే అన్నట్టుగా మొగ్గు చూపుతున్న వారి సంఖ్య పెరిగింది.
డిమాండ్ల సాధనతో ఎత్తిన పిడికిలి దింపుతామనే భావనలో ఉద్యోగులు, కార్మికులు. నిరాశ నిస్పృహల నుంచి బయట పడేందుకు నిరుద్యోగుల తపన. ఇలా ఒకరేంటి అందరికీ కలిసిరావాలనేదే అందరి కళ్లల్లో ఆశ.. ఆకాంక్ష.



భీమవరంలో బేకరీ వద్ద కేక్ ప్యాక్‌లు

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

భీమవరం క్రైం, డిసెంబరు 31 : జిల్లా ఎస్పీ రవిప్రకాశ్ ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ జనవరి 1 తేదీ నుంచి నెలాఖరు వరకు అమలులో ఉంటుందని కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పోలీస్‌వారి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని ఎవరైనా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు.

జోష్..

న్యూ ఇయర్ హడావుడి

కేక్‌లు, బిర్యానీ అమ్మకాల జోరు

2024కి ఘనంగా స్వాగతం



పాలకోడేరులో చికెన్ కొంటే ఉల్లిపాయలు,టమోటా ఉచితం..

భీమవరం అర్బన్, డిసెంబరు 31: న్యూ ఇయర్ జోష్ ఆదివారం మధ్యాహ్నం నుంచే మొదలైంది. 2023 సంవత్సరం ముగిసి 2024 సంవత్సరంలోకి అడుగు పెట్టే సమయాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. జిల్లాలో ఎక్కడ చూసినా న్యూ ఇయర్ జోష్ కన్పించింది. బేకరీల వద్ద కేక్‌ల కొనుగోళ్ల సందడి నెలకొంది. కొన్ని అపార్టుమెంట్లలో ఆదివారం ఉదయం నుంచే వేడుకలు మొదలుపెట్టారు. ఫ్యామిలీలు ఇలా ప్లాన్ చేసుకుంటే యువతీ యువకులు ఫ్రెండ్స్‌తో కలిసి ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. భీమవరం పట్టణంలో కేక్‌ల అమ్మకాల దుకాణాలు భారీగా వెలిశాయి..కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు ప్రతీ ఒక్కరు కేక్‌లను కొనేందుకు ఆసక్తి చూపడంతో వాటికి డిమాండ్ పెరిగింది. బిర్యానీ పాయింట్ల వద్ద ఆఫర్లు ప్రకటించారు. వన్ ప్లస్ వన్ స్కీమ్‌లను ప్రకటించారు. ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచే పలు ప్రాంతాల్లో బేకరీలు, రెస్టారెంట్లు కిటకిటలాడాయి. ఇళ్ల ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలికే ముగ్గులు వేసేందుకు రంగుల అమ్మకాలు జోరుగా సాగాయి.



మందు దుకాణాల వద్ద క్యూ | ఏలూరులో బిర్యానీ అమ్మకాలు



బదిలీపై వెళుతున్న అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఏవీ సుబ్బరాజు దంపతులను సత్కరిస్తున్న ఎస్పీ రవిప్రకాశ్

ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : ఎస్పీ

భీమవరం క్రైం, డిసెంబరు 31: నేరస్తులను పట్టుకోవడంలో, నేరాల నియంత్రణకు ఉపయోగపడే సీసీ టీవీ కెమెరాలు తమ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసే విధంగా ఎస్‌హెచ్‌లు చర్యలు తీసుకోవాలని ఎస్పీ రవిప్రకాష్ సూచించారు. ఆదివారం భీమవరం టౌన్‌హాల్‌లో డీఎస్పీలకు, అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌హెచ్‌వోలతో నేర సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, సారా అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణాకు అడ్డు వేయాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వెంటనే స్పందించాలన్నారు. రాత్రిపూట నిఘా మరింత పటిష్టం చేయాలన్నారు. పోక్సో కేసులలో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి గడువులోపు చార్జిషీట్ నమోదు చేయాలన్నారు. అనంతరం బదిలీ అవుతున్న జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఏవీ సుబ్బరాజు దంపతులను సత్కరించారు. వీఆర్‌ఎస్‌పై రిటైర్ అవుతున్న హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్‌రావును సత్కరించారు. అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేసినట్టు పోలీస్ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.



నరసాపురంలో కబడ్డీ ఆడుతున్న అంగన్‌వాడీలు

అదే జోరు..

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడీలు చేస్తున్న సమ్మె రోజు రోజుకూ ఉధృతమవుతోంది. ఆదివారం నాటికి 20వ రోజుకు చేరింది. జిల్లాలో పలుచోట్ల ఆదివారం వినూత్నంగా నిరసన తెలియజేశారు. దీక్షా శిబిరాల వద్ద ఆట పాటలతో నిరసన తెలిపారు. జిల్లాలోని నరసాపురం, పెనుగొండ, ఉండి, పాలకొల్లు, తణుకు, పెంటపాడు తదితర ప్రాంతాల్లో ధర్నాలు కొనసాగించారు. - 8లో..

పచ్చికబయళ్లా..పంటకాల్వలా

తూడు, చెత్త తొలగింపులో నిర్లక్ష్యం

నాలుగేళ్లుగా మొక్కుబడిగా ఓఅండ్‌ఎం పనులు



భీమవరం డిసెంబరు 31 : ఈ ఫొటో చూస్తే ఏమనిపిస్తుంది..? అదేదో పచ్చగడ్డి పెరిగిన పుంతలా కనిపిస్తోంది కదూ..పచ్చగడ్డితో పాటు మొక్కలు పెరిగాయి. కానీ ఇది భీమవరం సమీపంలో తూడు, గుర్రపు డెక్కతో మూసుకుపోయిన జిల్లాలోని మేజర్ ఇరిగేషన్ కెనాల్ గోస్తనీ వేల్పూరు (జీఅండ్‌వీ) కాల్వ. ఈ ఒక్క కాలువే కాదు. జిల్లాలోని పలు మురుగు, పంట కాలువలలో గత నాలుగు సంవత్సరాలుగా ఇవే దృశ్యాలు. ప్రతి ఏటా ఆగస్టు సెప్టెంబరు నెలలలో వచ్చే భారీ వర్షాలు, వరదలకు వరి,ఆక్వా రైతులు నిండా మునుగుతున్నారు. ఆధునీకీకరణ చేపట్టకపోయినా పర్వాలేదు.. కనీసం మెయింటెనెన్స్ పనులు చెయ్యాలని రైతులు కోరు తున్నారు. కాల్వలు మూసివేత సమయంలో అంచనాలు తయారు చేసి టెండర్లు పిలుస్తారు. తరువాత వర్షాకాలానికి ముందు తొలగింపు చేపట్టేవారు.



బొండాడ డ్రెయిన్‌లో ఇటీవల చేపట్టిన తూడు తొలగింపు పనులు

నాలుగు సంవత్సరాలుగా ఈ పనులుకు టెండర్లు పిలుస్తున్నారు. కానీ కాంట్రాక్టర్లు రావడం లేదు. బిల్లులు మంజూరు చెయ్యరని భయపడుతున్నారు. ఈ పరిస్థితులపై జిల్లా వ్యవసాయ మండలి సమావేశంలో రెండుమూడు సార్లు చర్చలు జరిగాయి. జిల్లా మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేసిన ప్రతిపాదనలకు కూడా దిక్కులేకుండా పోయింది. రూ. 80 కోట్లు విలువైన పనులు ప్రతిపాదనకే సరిపోయాయి. పనులు సాగడం లేదు.

రెండు కాల్వలకు నిధులు

మంత్రి కార్మూరి నాగేశ్వరరావుకు కలెక్టర్ ప్రశాంతి పరిస్థితి వివరించగా ఇటీవలే మొగదిండి, బొండాడ డ్రైన్‌ల ప్రక్షాళనకు రూ. 20 లక్షలు కేటాయించారు. ప్రస్తుతం పనులు సాగుతున్నాయి. ఈ ఏడాదైనా గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని పంటకాలువలు కట్టే సమయంలో తూడు, చెత్త తొలగించాలని రైతులు కోరుతున్నారు. రెండో పంటపై దీని ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఆకివీడులో 8
చెత్త గొడవ
కూలీలను అడ్డుకున్న పారిశుధ్య కార్మికులు



మిర్చికి మిచౌంగ్ దెబ్బ 9
ఎండుతున్న తోటలు..రైతుల్లో ఆందోళన

గరగపర్రులో వినాయక విగ్రహ ప్రతిష్ఠ


వినాయకుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రామరాజు

పాలకోడేరు, డిసెంబరు 31 : గరగపర్రులో వరసిద్ధి వినాయక విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎమ్మెల్యే మంతెన రామరాజు, డీసీసీబీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు దర్శించుకున్నారు. ఆలయ పునఃప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని రెండు రోజులుగా ఆలయం వద్ద ప్రత్యేక హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీటీసీ షేక్ పాపాసాహేబ్, ఇందుకూరి బలరామకృష్ణంరాజు, బిల్డర్ శివరామరాజు, కామన రాంబాబు, దెందుకూరి ఠాగూర్ కోటేశ్వరరాజు, భక్తులు పాల్గొన్నారు.

చిన్నారుల గొబ్బిళ్ల సంబరాలు



భీమవరం టౌన్, డిసెంబరు 31: భీమవరం గునుపూడి బంట్రోతువారి వీధిలోని శ్రీ కృష్ణ భగవాన్ స్వామి ఆలయంలో 50 మంది చిన్నారులచే గొబ్బిళ్ల సంబరాలను ఆదివారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. చిన్నారులకు మన సాంప్రదాయలు, పండుగల విశిష్టతను తెలియజేయాలనే ప్రతీ వారం ఈ ఆలయంలో గొబ్బిళ్ల సంబరాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొమ్ము శ్రీనివాస్, కమిటీ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఆకివీడులో కార్మికులు-పోలీసుల మధ్య వాగ్వివాదం.. చెత్తకుప్పలపై కూర్చున్న కార్మికులు.. భీమవరంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

కూలీలతో చెత్తను ఎత్తివేసే ప్రయత్నం

అడ్డుకున్న మునిసిపల్ కార్మికులు.. రంగంలోకి దిగిన పోలీసులు

ఆకివీడు, డిసెంబరు 31: పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో ఎక్కడ చెత్త అక్కడే ఉండడంతో వీధులు కంపు కొడుతున్నాయి. దీనితో ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొచ్చి అధికార పార్టీ నేతలు ఆదివారం చెత్త ఎత్తిస్తుండగా పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నేతలు అడ్డుకున్నారు. ఎస్‌ఐ బత్తిన నాగబాబు, పోలీసులు వచ్చి మాట్లాడారు. మీ సమస్యల మీద మీరు పోరాటాలు, సమ్మెలు చేసుకోండి అంతేగాని చెత్తను ఎత్తకుండా అడ్డుకుంటే కుదరదని అన్నారు. జవర్‌హర్ పేటలో కార్మికులకు అండగా స్థానిక మహిళలు నిలిచారు. హై-డాక్టర్ వీధిలో చెత్త తీస్తున్న కూలీలను కార్మికులు అడ్డుకోడంతో స్థానికులు వచ్చి చెత్త తీయాల్సిందేనని పట్టుబట్టారు. దీనితో కార్మికులు చెత్తపైనే కూర్చుండడంతో వైస్ ఛైర్మన్ చెత్తను తీసుకొని ట్రాక్టర్‌లో వేయడంతో చేసేదిలేక పొట్టిశ్రీరాముల సెంటర్ దగ్గరకు వెళ్ళి రాస్తారోకో చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో రాస్తారోకో విరమించి శిబిరంలోకి వెళ్ళి సమ్మె చేశారు.

భీమవరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసే విధానాలు విడనాడాలని..న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని జేఏసీ నాయకులు నీలాపు రాజు, బంగారు లక్ష్మి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆదివారం భీమవరంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. జేఏసీ నాయకులు బి.వాసుదేవరావు, నీలాపు నాని, ధనలక్ష్మి, రాము, సత్యనారాయణ పాల్గొన్నారు.

మార్కెట్‌లో కొత్త ఆఫర్లు

కిటకిటలాడిన మార్కెట్లు
అర్ధరాత్రి వరకు రోడ్లపై యువత హుషారు
కొత్త సంవత్సరానికి స్వాగతం

పాలకోడేరు, డిసెంబరు 31 : గ్రామాల్లో కొత్త సంవత్సరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని ఆఫర్‌లు మీద ఆఫర్‌లు పెడుతూ వ్యాపారులు ప్రజలను ఆకట్టుకునే విధంగా వ్యాపారాలు సాగించారు. గొల్లలకోడేరు గ్రామంలో ఇంకొంచెం వినూత్నంగా ఒక కేజీ చికెన్ కొంటే కేజీ ఉల్లిపాయిలు, కేజీ టమాటాలంటూ బ్యానర్‌లు ఏర్పాటు చేయడంతో చికెన్ షాపు కిటకిటలాడింది. అదేవిధంగా అన్ని గ్రామాల్లోనూ చికెన్ బిర్యాని సెంటర్లు ఏర్పాటు చేసి చికెన్ బిర్యాని కొంటే డ్రింక్స్ ఫ్రీ అంటూ ఇలా ఆకర్షించే విధంగా వ్యాపారాలు సాగించారు.

ఆకివీడు: రండీబాబూ..రండీ ఒకటి కొంటే ఒకటి ఫ్రీ అంటూ వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. మద్యం దుకాణాలు ఆదివారం అర్ధరాత్రి వరకూ అమ్మకాలు జరుపుతుండడంతో మందు బాబులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. దీనికి తోడు దమ్ బిర్యాని, పలావ్‌లకు ఆఫర్లు ఉండడంతో దుకాణాలు ఖాళీ లేవు. ఇక ముగ్గులు, పండ్లు, కేకులు, పువ్వులు- బొకెల దుకాణాలు సందడి నెలకొన్నాయి. ట్రాఫిక్ లేకుండా పోలీసులు నియంత్రించారు.

కాళ్ళ: కోమటిగుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ బోనం శివకుమార్ ఫౌండేషన్ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామస్తులకు బిర్యానీ ప్యాకెట్లు, కేకులు, కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు.

ఉండి: కొత్తసంవత్సరానికి స్వాగతం చెబుతూ మహిళలు ముగ్గులతో సందడి చేశారు. ఆదివారం రాత్రి ఉండిలోని కొండ్రుతుపేట, విలేకరులకాలనీ, బాలాజీరావుపేట, కాపులపేట, పెదపేట, కొత్త పేట, స్టేషన్‌రోడ్, బల్లవంతెన సెంటర్, గోరింతోట తదితర పేటలలో మహిళలు ముగ్గులు పెట్టారు. ఒకరికంటే మరొకరు రంగురంగుల ముగ్గులను వేసి అందరిని ఆకట్టుకునే విధంగా వేశారు. వేసి ముగ్గులకు రంగులను దిద్దారు. దాంతో అవి చూడడానికి ఆకర్షణీయంగా అందంగా కనిపించాయి. నూతన సంవత్సరంనకు అక్కాచెల్లెలు దేవి, దుర్గలు ముగ్గులతో స్వాగతం పలికారు.


ఉండిలో ముగ్గులు వేస్తున్న మహిళలు.. కాళ్ళలో బిర్యానీ ప్యాకెట్లు సిద్ధం.. ఆకివీడులో రంగుల అమ్మకం

9న సంక్రాంతి సంబరాలు

భీమవరం టౌన్, డిసెంబరు 31: జనవరి 9వ తేదీన భీమవరం మెంటేవారి తోటలో శ్రీ విజ్ఞాన వేదిక, వండర్ కిడ్స్, మెంటేవారితోట యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, ప్రాచీన కళా ప్రదర్శనలు, రంగవల్లుల పోటీలు, విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నిర్వహణ కమిటీ తెలిపింది. సంబరాల సమీక్ష సమావేశం వండర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ అల్లు రామకృష్ణ, వనజాక్షి, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి నిర్వహించారు. జనవరి 9వ తేదీ ఉదయం 8గంటలకు ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని, పట్టణ స్థాయిలో మహిళలకు రంగవల్లు పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎం.సీతారాం ప్రసాదు, కే గోపీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాం..

భీమవరం రూరల్, డిసెంబరు 31 : 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలు అన్నింటిని దాదాపుగ అమలు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైసీపీ పార్టీ భీమవరం మండల యూత్ అధ్యక్షునిగా నియమితులైన జవ్వాది గణేష్ ఆదివారం వందలాది మంది పార్టీ శ్రేణులతో వచ్చి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా గణేష్‌ను అభినందించి మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరిని కూడా పార్టీ ఖచ్చితంగా గుర్తు పెట్టుకుంటుందన్నారు. ప్రతీ ఇంటికి లక్ష నుంచి 5లక్షలకు పైగానే మేలు జరిగే విధంగా నవరత్న పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పేరిచర్ల విజయనరసింహరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటసాల జయంతి

భీమవరం అర్బన్, డిసెంబరు 31: ఘంటసాల పాటలు యుగాంతం వరకు చెరగని ముద్ర వేసుకున్నాయని మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో పద్మశ్రీ ఘంటసాల జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి మందిర కార్యదర్శి కుక్కల బాల, సభ్యులు సరిపిడల రామారావు, చెరుకువాడ రంగసాయి, అమూల్యరావు, కలిదిండి గోపి వర్మ పాల్గొన్నారు.


ఉండిలోని చర్చిలో క్యాండిల్స్ వెలిగించిన సంఘస్తులు

కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ చర్చిల్లో ప్రార్థనలు

ఉండి, డిసెంబరు 31: పాత సంవత్సరానికి వీడ్కోలు.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండలంలోని ఆయా చర్చిలలో ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్లు ప్రార్ధనలతో కార్యక్రమాలను ప్రారంభించారు. సంఘస్తులు, యువతీ యువకులు, మహిళలు, చిన్నారులు ఆయా పాటలను పాడి దేవుని ఆరాధించారు. కొత్త ఏడాదికి క్యాండిల్స్‌తో స్వాగతం పలికారు. మండలంలోని ఉండి, ఎన్‌ఆర్‌పిఅగ్రహారం, చెరుకువాడ, యండగండి, పెదపుల్లేరు, వాండ్రం, చిలుకూరు, మహదేవపట్నం, కోలమూరు, పాందువ్వ, ఉణుదుర్రు, ఉప్పులూరు, వెలివర్రు తదితర గ్రామాలలోని చర్చిలలో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

వైసీపీవన్నీ మోసపూరిత హామీలే: పొత్తూరి

నరసాపురం టౌన్, డిసెంబరు 31: వైసీపీ ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్దాలేనని దానికి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలే నిదర్శనమని టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జగన్ ఇచ్చిన మోసపూరిత హామీల పేరుతో రూపొందించిన పుస్తకాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అంగన్‌వాడీ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, నిరుద్యోగులు, యువతకు, రాష్ట్ర ప్రజలకు ఆనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చి అందరిని జగన్ దగా చేశారని అన్నారు. అనేక హామీలు అమలు చేయకుండానే మోసం చేశారని అన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవి, పాలూరి బాబ్జీ, వాతాడి ఉమా, భూపతి నరేష్, పొన్నాల నాగబాబు, సంకు భాస్కర్, మల్లాడి మూర్తి, వైఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆటపాటలతో అంగన్‌వాడీల నిరసన


పాలకొల్లులో మాజీ ఎమ్మెల్సీ అంగరకు వినతి పత్రం


పెనుగొండలో అంగన్‌వాడీల ఆటాపాటా


ఆకివీడులో ఆటపాటలతో అంగన్‌వాడీల నిరసన

పాలకొల్లు టౌన్/ఆచంట/ పెనుగొండ/ నరసాపురం టౌన్/ తణుకు/పెంటపాడు, ఆకివీడు, డిసెంబరు 31: పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద వేతనాల పెంచాలని కోరుతూ నిరసన దీక్ష చేస్తున్న అంగనవాడీలకు ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సంఘీభావం తెలిపారు. పార్టీ అధిష్టానం దృష్టికి సమస్యను తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఆచంట కచేరి సెంటర్‌లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఎం జగన్ తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆటలు పాటలతో నృత్య ప్రదర్శన చేశారు. సీఐటీయు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, వైట్ల ఉషారాణి, షైలే విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, మహేశ్వరి పాల్గొన్నారు. పెనుగొండలో కోలాట, కబడ్డీ, తదితర కార్యక్రమాలు నిర్వహించి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఆవుల శ్రీనివాసరావు, కంబాల ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు పాల్గొన్నారు. నరసాపురం అంబేద్కర్ సెంటర్‌లో అంగన్‌వాడీలు కబడ్డీ ఆడి నిరసన తెలిపారు. ఆడుదాం ఆంధ్రా అంటూ రెండు టీమ్‌లుగా ఏర్పడి జగన్ టీం సభ్యుల్ని అవుట్ చేస్తూ జగన్ అవుట్ అంటూ నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు త్రిమూర్తులు, కె.పెద్దిరాజు, పి.రాము, రాజేశ్వరి, నిర్మల, విజయకుమారి పాల్గొన్నారు. తణుకులో అంగన్‌వాడీలు రాష్ట్రపతి రోడ్డులో నిరసన తెలిపారు. వసంతకుమారి, రాజకుమారి, కనకదుర్గ, మధుశీల, మణిమాలతి తదితరులు పాల్గొన్నారు. ఆకివీడులో సీఐటీయూ కార్యాలయంలో ఆటలాడుతూ వినూత్నరీతిలో అంగన్‌వాడీలు సమ్మె చేశారు.

నేటి నుంచి రేషన్ బియ్యం


రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు ఏడిద శ్రీనివాసరావు

ఉండి, డిసెంబరు 31: రేషన్‌కార్డుదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరుకులను పంపిణీ చేయాలని తహసీల్దారు ఏడిద శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల రేషన్ డీలర్లు, ఎండియులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు ప్రతీ లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యం ఉచితంగాను, పంచదార, కందిపప్పు, గోధుమపిండిలు నగదుకు అందించాలన్నారు. కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెన్నంశెట్టి బాబి, గాదిరాజు రామాంజనేయరాజు, పేరిచర్ల మురళీకృష్ణంరాజు, కొమ్మన నాగబాబు, లక్ష్మణకుమార్ పాల్గొన్నారు.

ఉండిలో క్యారల్స్ ప్రదర్శన



ఉండి, డిసెంబరు 31 :క్రిస్మస్ పండుగలో భాగంగా యూత్ క్రిస్మస్ పండుగను అంతా ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఎన్ఆర్‌పిఅగ్రహారం చర్చ వద్ద ప్రార్థనలు జరుపుతూ యువతీ యువకులు క్యారల్స్, క్యాండిల్స్‌తో సందడి చేశారు. ఎన్ఆర్‌పి అగ్రహారం నుంచి ఉండి పెద్దవంతెన సెంటర్ వరకు యూత్‌క్రిస్మస్‌ను సందడితో చేశారు. యువతీయువకులు, మహిళలు, చిన్నారులు హాజరయ్యారు.

దక్షిణ భారత సైన్స్ ఎగ్జిబిషన్‌కు
చింతలపూడి విద్యార్థినుల ఎంపిక

▸ రాష్ట్రస్థాయి విజేతలకు ఏలూరు జిల్లా కలెక్టర్ అభినందనలు


విద్యార్థినుల బృందానికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ తదితరులు

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబరు 31 : రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గ్రూప్ విభాగం ప్రదర్శనల్లో ప్రథమ స్థానంలో నిలిచి దక్షిణభారత సైన్స్ ఎగ్జిబిషన్‌కు చింతలపూడి జడ్పీ హైస్కూలు విద్యార్థినులు ఎంపిక య్యారు. జాతీయ శాస్త్ర, సాంకేతిక మండలి (ఎన్‌సీఎస్‌టీ) ఆధ్వర్యంలో గతనెల 28,29 తేదీల్లో కడపలో నిర్వహించిన గ్రూప్ విభాగం ప్రదర్శనలో ఎంపికైన కె.మహిత, ఎం.శ్రీవర్ధిని, గైడ్‌టీచర్ కె.రవికుమార్‌లను ఆదివారం ఏలూరులో కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ అభినందించారు. ఈ ఏడాది బాలాసోర్, పలాసలలో చోటుచేసుకున్న రెండు ఘోర రైలు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని రైలు ప్రమాదాలను నిరోధించేందుకు ఆటోమేటిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం, కవచ్ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో ఈ విద్యార్థినుల బృందం ప్రదర్శనలో చూపించిన విషయం తెలిసిందే.. ఆయా రాష్ట్రస్థాయి పోటీల విజేతలతో జనవరి 27నుంచి ఆరు రోజుల పాటు విజయవాడలో దక్షిణభారత సైన్సు ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఎంపికైన విద్యార్థులు జాతీయస్థాయి ఎగ్జిబిషన్‌కు అర్హత సాధిస్తారు. ఈ పోటీల్లో సౌత్‌నుంచి మొత్తం 8 రాష్ట్రాల సైన్స్ ఎగ్జిబిషన్‌ల విజేతలు పాల్గొంటారని జిల్లా సైన్స్ ఆఫీసర్ సీహెచ్.ఆర్.ఎం.చౌదరి, డీఈవో పి.శ్యాంసుందర్, స్కూలు హెచ్‌ఎం వడ్లపట్ల మురళీకృష్ణ తెలిపారు.

నృత్యగురువు నాగమణిబుద్దదేవ్‌కు పురస్కారం అందజేత


అవార్డు స్వీకరించిన నాగమణిబుద్దదేవ్

ఏలూరు కల్చరల్, డిసెంబరు 31: ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ కూచిపూడి నృత్యగురువు ఎ.నాగమణిబుద్ద దేవ్ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్నారు. నృత్యకళారంగానికి ఆమె చేసిన విశిష్టసేవను గుర్తించి కర్నాటకకు చెందిన శ్రీరాజరాజేశ్వరి సాంస్కృతిక కళాసంస్థ నవసంది ఆలయ సంప్రదాయ నృత్యప్రదర్శనలో భాగంగా ఆత్మీయగౌరవ సత్కారంతో ఘనంగా సత్కరించారు. బెంగళూరు చౌడప్ప మెమోరియల్ హాల్లో జరిగిన కార్యక్రమానికి కర్నాటక మాజీ ఉపముఖ్యమంత్రి అస్వత్‌నారాయణ, వేదాంతం రామలింగశాస్త్రి, సంస్కృతి కళాశాల నిర్వాహకులు డాక్టర్ వీణామూర్తి, విజయ్ తదితరుల చేతులమీదుగా సత్కారాన్ని అందుకున్నారు. ఆమె పురస్కారం పొందడంపై కూచిపూడి నృత్యగురువులు, శిష్యులు హర్షం ప్రకటించారు.

గౌరవ వేతనాల బిల్లులు నేరుగా ఇవ్వండి

▸ డీఈవోకు పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల వినతి


డీఈవోకు వినతిపత్రాన్ని అందజేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబరు 31 : సమగ్రశిక్ష ఏలూరు జిల్లా ప్రాజెక్టులో పనిచేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల నెలవారీ గౌరవ వేతనాల బిల్లులను ఎంఈవోల ద్వారా కాకుండా సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలే నేరుగా జిల్లా ప్రాజెక్టు కార్యాలయానికి పంపేలా ఉత్తర్వులు ఇవ్వాలని పార్ట్‌టైం ఉద్యోగులు కోరారు. ఈ మేరకు ఆదివారం డీఈవో శ్యాంసుందర్‌కు పార్ట్‌టైం ఉద్యోగులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఏపీ పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బోస్, కన్వీనర్ ఎస్.రజనీకాంత్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ విధానాన్ని పొరుగున వున్న పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు చేస్తున్నారని డీఈవో దృష్టికి తీసుకెళ్ళారు. సంఘ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈనెలలో పార్ట్‌టైం ఆర్ట్, క్రాఫ్ట్ టీఎల్‌ఎం మేళాను ఏలూరులో నిర్వహించనున్నామని దీనికి సహకరించాలని కోరారు. ఉద్యోగుల వినతిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని డీఈవో హామీ ఇచ్చారు. సంఘ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్, పి.సుబ్బారావు, బి.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

28న సీపీఎస్ ఉద్యోగుల చలో విజయవాడ

▸ ఏపీసీపీఎస్‌ఈఏ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక


రామారావు రాజశేఖర్

ఏలూరు ఎడ్యుకేషన్, డిసెంబరు 31 : 'ఓట్ ఫర్ ఓపీఎస్' నినాదంతో ఈనెల 28న చలో విజయవాడ ఆందోళనకు ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం సమావేశమైన సంఘ నాయకులు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమాలోచనలు చేశారు. అనంతరం సంఘ ఏలూరు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సీహెచ్.సూర్యకుమార్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆర్.రామారావు, ఎస్.రాజశేఖర్, ఆర్థిక కార్యదర్శిగా ఎం.రాంబాబు, సహ అధ్యక్షుడిగా కె.చక్రవర్తి, మహిళా అధ్యక్షురాలిగా బి.మోహనరాణి ఎన్నికయ్యారు. స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా టి.శ్రీప్రసాద్, ఆర్.నాగదుర్గారావు, జి.సాయిశ్రీనివాస్, కె.బుచ్చిబాబు, అదనపు కార్యదర్శిగా ఎం.బెన్‌హర్, అదనపు ఆర్థిక కార్యదర్శిగా ఆర్.రామకృష్ణ, జిల్లా కార్యదర్శులుగా డి.ప్రవీణ్‌మీరా, జి.రాజేష్, ఎ.నయోమిరాణి, కె.శ్రీనివాస్, ఎ.సుధీర్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా కె.శ్యామ్, బి.మణికంఠ, ఎం.కిరణ్, ఎస్.అప్పారావు, వి.వల్లీలను ఎన్నుకున్నారు.


ద్వారకాతిరుమల మినీ బైపాస్ రోడ్డుపై ప్రయాణిస్తున్న భారీలోడు చెరకు ట్రాక్టరు (ఇన్‌సెట్‌లో) లోడును తప్పించుకుని వెళ్తున్న వాహనదారుడు

ప్రమాదం సుమీ..!

ద్వారకాతిరుమలలోని మినీ బైపాస్‌రోడ్డులో కనిపించిన ఈ చిత్రం ప్రమాదాలకు దర్పణంగా నిలుస్తోంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక మినీబైపాస్ రోడ్డు మీదుగా భారీ లోడు వాహనాలు రాకూడదంటూ పోలీసులు ఆదేశాలు జారీ చేయక పోవడంతో చెరకు లోడు, ఆయిల్‌పాం లోడు వాహనాలు యథేచ్ఛగా తిరుగుతూనే ఉన్నాయి. ద్వారకాతిరుమల నుంచి బయటకు వెళ్లే వాహనాలు మినీబైపాస్ మార్గం నుంచి ప్రయాణించకూడదన్న నిబంధనలు పోలీసులు సక్రమంగా అమలుచేయకపోవడంతో వాహనదారులు దర్జాగా అటువైపుగా సంచరిస్తున్నారు. భారీ లోడు వాహనాలతో ఎటువంటి ప్రమాదాలు జరగకముందే పోలీసులు నిఘా ఏర్పాటు చేయాలని పలువురు భావిస్తున్నారు.

- ద్వారకాతిరుమల





న్యూ ఇయర్ జోష్..

ఉమ్మడి పశ్చిమ జిల్లాలోని పట్టణ, మండల గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నుంచి న్యూఇయర్ జోష్.. కనిపించింది. స్వీట్లు, కేక్‌లు, పండ్ల దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. మందుబాబులు సందడి నెలకొంది. అర్ధరాత్రి 12 గంటలు దాటగానే టపాసుల మోతల మధ్య కేక్‌లు కట్‌చేసి హ్యాపీ న్యూఇయర్ అంటూ యువత కేరింతలు కొట్టింది. ఇంటి లోగిళ్లను మహిళలు రంగవల్లులతో అలంకరించారు.

3న మంగళగిరిలో సర్పంచ్‌ల రాష్ట్రసదస్సు

▸ పంచాయతీ చాంబర్ ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గోపాలరావు


సమావేశంలో మాట్లాడుతున్న కడలి గోపాలరావు, తదితరులు

ఏలూరు రూరల్, డిసెంబరు 31 : కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రప్రభుత్వం తక్షణమే పంచాయతీలకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల మూడో తేదీన మంగళగిరిలో సమర శంఖారావం పేరుతో సర్పంచ్‌ల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు పంచాయతీ చాంబర్ ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు కడలి గోపాలరావు తెలిపారు.ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళగిరిలోని సీకే ఫంక్షన్‌హాల్లో పంచాయతీరాజ్ సర్పంచ్‌లు, పంచాయతీ రాజ్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తామ న్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్‌ఛార్జీలకు పంచాయతీల నిధులు సర్దుబాటు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులను సైతం వైసీపీ ప్రభుత్వం అక్రమంగా దోచేసిందన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లను పంచాయతీలో విలీనం చేయాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు రూ.15వేలు, జడ్పీటీసీ, ఎంపీపీలకు రూ.30వేలు జీతం పెంచాలని డిమాండ్ చేశారు. 16 డిమాండ్ల సాధనకోసం మంగళగిరిలో రాష్ట్రసదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సదస్సుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్ తదితరులు హాజరవుతారని, ఉభయగోదావరి జిల్లాల నుంచి సర్పంచ్‌లు హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సర్పంచ్‌లు అడపా శ్రీనివాసరావు, నెక్కళపు సురేష్‌బాబు, సూర్యచంద్రరావు, రేకపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా... అధ్యయనోత్సవాలు


శ్రీవారు, అమ్మవార్ల వద్ద సేవాకాలం జరుపుతున్న అర్చకులు, పండితులు

ద్వారకాతిరుమల, డిసెంబరు 31: శ్రీవారి క్షేత్రంలో ద్రవిడ ప్రబంధ అధ్యయనోత్స వాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం ఉభయదేవేరులతో స్వామివారిని తొళక్క వాహనంపై ఉంచి అలంకరించి నిత్య కల్యాణమండప ఆవరణలోకి తెచ్చారు. మండపంలో ఏర్పాటు చేసిని వేదికపై ఉంచిన బంగారుసింహాసనంపై ఉత్సవమూర్తులను ఉంచి విష్వక్సేనపూజ, పుణ్యహవాచనను అర్చకులు జరిపారు. అనంతరం నవకలశస్నపన, అభిషేకాలు నిర్వహించారు. ఆతరువాత తిరుమంజనాలు జరిపి స్వామి, అమ్మవార్లకు హారతులిచ్చారు. ఆలయ అర్చకులు, పండితులు సేవాకాలాన్ని జరిపి భక్తులకు తీర్థ, ప్రసాదవితరణ జరిపారు. అనంతరం రాత్రి శ్రీవారి తిరువీధిసేవ క్షేత్రంలో వైభవంగా జరిగింది.


బహుమతులు అందుకున్న వారితో నిర్వాహకులు, ప్రముఖులు

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

భీమవరంటౌన్,డిసెంబరు 31:బాలోత్సవములు వంటి ద్వారా శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తలు తయారు కావాలని పలువురు వక్తలు అన్నారు. భీమవరం పట్టణంలోని చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాలలో బాలోత్సవం కార్యక్ర మంలో భాగంగా రెండోరోజు ఆదివారం జాతీయ పతాకాన్ని రాజా రామ్మోహన్‌రాయ్ ద్విశత జయంతి డిగ్రీ కళాశాల గత కాలపు ప్రిన్సిపాల్ ఎస్వీ రమణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రమణారావు మాట్లాడుతూ భీమవరం ప్రాంతంలో స్వాతంత్ర్య సమర యోధులతో పాటు ప్రముఖ శాస్త్రవేత్తలు పద్మభూషణ్ లు స్వామి జ్ఞానానంద, అయ్యగారి సాంబశివరావు, ఎల్లాప్రగడ సుబ్బారావు వంటి వారు జన్మించి ప్రపంచానికి ఎన్నో సేవలు అందించారన్నారు. అటువంటి వారి ప్రేరణ బాలోత్సవంలో బాలలకు అందించాలన్నారు. సంగీత విద్వాంసుడు, గాయకుడు పిప్పళ్ళ ప్రసాద్ 'రఘుపతి రాఘవ రాజారాం.. పతీత పావన సీతారాం' సమర గేయాన్ని ఆలపించారు. మ్యాజిక్ స్టార్ దంతులూరి బోసు మ్యాజిక్ షో చిన్నారులను ఆకట్టుకుంది. జీపీసీ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో రోప్ స్కిప్పింగ్ ప్రదర్శన నిర్వహించిన అనంతరం సత్కరించారు. శనివారం నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు ప్రశంసా పత్రాలను డీఈవో ఆర్‌వీ రమణారావు అందించారు. బాలోత్సవం అధ్యక్షుడు ఇందుకూరి ప్రసాదరాజు, కార్యదర్శి సీహెచ్ పట్టాభిరా మయ్య, అసోసియేట్ అధ్యక్షుడు గాతల జేమ్స్, చెరుకువాడ రంగసాయి, చైతన్య ప్రసాద్, సీహెచ్ సాయిరాం, అల్లూరి అరుణ్, జి.ధనుష్, కలిగట్ల గోపాలశర్మ తదితరులు పాల్గొన్నారు.

పది మంది జూదరుల అరెస్ట్

చింతలపూడి, డిసెంబరు 31:మేడిశెట్టివారిపాలెం సమీపంలోని పామాయిల్ తోటలో పేకాట స్థావరంపై చింతలపూడి పోలీసులు ఆదివారం దాడి చేసి పది మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.24,550, ఎనిమిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

వ్యక్తిపై దాడి

భీమవరం క్రైం, డిసెంబరు 31 : భీమవరం బస్టాండ్‌లో ఓ వ్యక్తిపై ముగ్గురు దాడి చేశారని సీఐ అడబాల శ్రీను ఆదివారం తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు.

బాలుడి వైద్యానికి ఆర్థిక సహాయం


బాలుడి కుటుంబ సభ్యులకు విరాళం అందిస్తున్న కాన్వెంట్ యాజమాన్యం

మొగల్తూరు, డిసెంబరు 31: మొగల్తూరుకు చెందిన కొత్తలంక క్రాంతి కుమార్ అనే నాలుగు సంవత్సరాల బాలుడు ఇటీవల రెండు అంతస్థుల భవనం పైనుంచి ప్రమాద వశాత్తూ జారి పడడంతో తీవ్ర గాయాలపాల య్యాడు. దీంతో అతని తల్లిదండ్రులు విజయవాడలోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నారు. బాలుడి తండ్రి సుబ్రహ్మణ్యం కమ్మరి పని చేసుకుని జీవిస్తున్నాడు. కోమాలో ఉన్న బాలుడి వైద్యానికి తల్లిదండ్రులు అప్పులు చేసి రూ.10లక్షలు వరకూ ఖర్చు చేశారు. ఇంకా వైద్యానికి రూ.20లక్షలు ఖర్చుచేస్తేగాని బతికే పరిస్థితి లేదు. బాలుడు చదువుతున్న మొగల్తూరు మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు వితరణ చాటారు. వారి ఆర్థిక సహకారంతో పాటు వారి బంధుమిత్రులు గ్రామస్థుల నుంచి రూ.లక్షా 30వేల విరాళాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ జక్కంశెట్టి బాబూరావు బాలుడు పెద్దనాన్న అవినాష్‌కి అందించారు. వైద్యానికి ఆర్థిక సహాయం చేసే దాతలు 95021 40989 లేదా 92988 03876కు ఫోన్‌పే చేసి సహకరించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఉద్యమాల నేత సాబ్జి : మోషేన్


మాట్లాడుతున్న మోషేన్‌రాజు

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 31: ఎమ్మెల్సీ సాబ్జి ఉద్యమాల నేతగా శాసన మండలిలో తన గళం విప్పి ప్రజా, ఉద్యోగ సమస్యల పరిష్కారానికి తపించేవారని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సాబ్జి సంస్మరణ సభలో ఆయన పాల్గొని సాబ్జి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి గోపీమూర్తి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఎస్ విజయరామరాజు, ఏకేవీ రామభద్రం తదితరులు ప్రసంగించారు.

ఏలూరు స్టేషన్‌లో 'అమృత భారత్ రైలు'

ఏలూరు క్రైం, డిసెంబరు 31 : భారతదేశంలోనే రెండోవ అమృత భారత్ రైలు(మాల్డా టౌన్ నుంచి ఎస్ఎవీటీ బెంగళూరు)ను గత నెల 29వ తేదీన మాల్డా టౌన్‌లో ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ రైలు ఆదివారం రాత్రి 7.30 గంటలకు ఏలూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోగా పలు పార్టీ నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. తిరిగి ఏలూరు నుంచి వెళ్లేందుకు జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఏలూరు రైల్వేస్టేషన్ మేనేజర్ రమేశ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు కేక్‌ల వితరణ



నూజివీడు, డిసెంబరు 31: ఆగిరిపల్లి మండలంలోని చర్చిలకు టీడీపీ ఆగిరిపల్లి మండల ప్రతినిధి మాదల సత్యకుమార్ సుమారు 300 కేక్‌లు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు జన్యావుల రాజశేఖర్, ముల్లంగి శ్రావణ్ కుమార్, బట్టుమర్తి రవీంద్ర పాల్గొన్నారు.

సీఎం పదవిపై తీర్మానం

▸ కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామజోగయ్య

పాలకొల్లు, డిసెంబరు 31: '2024 సంవత్సరంలో జనసేన-తెలుగుదేశం కూటమి విజయం సాధిస్తే పదవుల పంపకం జరిపించవలసినదిగా టీడీపీ అధినేత చంద్రబాబును కోరుతూ తీర్మానం చేశాం.. మొదటి రెండున్నరేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగాను పవన్ కల్యాణ్‌కు లా అండ్ ఆర్డరు, హోమ్, రెవెన్యూ పోర్టు పోలియోలతో సహముఖ్యమంత్రిగా నియమించాలి.. తర్వాత రెండున్నరేళ్లు పవన్‌కల్యాణ్ ముఖ్యమంత్రిగా లోకేశ్ సహ ముఖ్యమంత్రిగా అధికారం పంచుకోవాలి' అని కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య అన్నారు. ఆదివారం పాలకొల్లులో కాపు సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆయా జిల్లాల కో-ఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు, పలు రంగాల అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టులో కాపులకు రిజర్వేషన్లు కలుగచేసే విషయంలో కాపు సంక్షేమ సేన తరపున వేసిన పిటీషన్‌పై జరుగుతున్న విచారణ లోని వివిధ పరిణామాలను, ప్రభుత్వం తమ కౌంటర్‌లో కాపులకు వ్యతిరేకంగా పోరాడుతున్న అంశాన్ని సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఇకపై కాపు సంక్షేమ సేన కాపు, తూర్పుకాపు సంక్షేమ సేనగా రూపు దిద్దుకోవటానికి తీర్మానించారు. 2024 ఎన్నికలలో కాపు సంక్షేమ సేన జిల్లా, నియోజకవర్గ కమిటీలు ఇతర కాపు సంఘాలను, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కులస్తులను కూడా కలపుకుని జనసేన- తెలుగుదేశం కూటమిని నెగ్గించటానికి కృషి చేయాల్సిందిగా తీర్మానించారు.

ఆక్వా రైతుల సమస్యలు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

▸ ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు


ఫిషరీస్ ప్రతినిధులను సత్కరిస్తున్న ఆక్వా రైతులు

గణపవరం, డిసెంబరు 31: ఆక్వా రైతుల సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఆదివారం గణపవరం రైతు భరోసా కేంద్రంలో విశాఖపట్నం నుంచి వచ్చిన సంస్థ ప్రతినిధులు ఎ.ఉదయకుమార్, ఎంఆర్ఎస్ బాబు ఆక్వా రైతులు, మత్స్య సహకార సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిసాన్ క్రెడిట్‌కార్డు రుణాల పంపిణీ కూడా తెలియజేశారు. తమ సమస్యలన్ని కూడా ఈనెల రెండో తేదీన భీమవరం వస్తున్న కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం దృష్టికి తీసుకెళ్తామని ప్రతినిధులు తెలిపారు. అనంతరం రైతులు వారిని సత్కరించారు. గణపవరం మత్స్యశాఖాధికారి శివరామకృష్ణ, గ్రామ మత్స్య సహాయకులు షర్మిలాదేవి, భాస్కర్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

శనివారపుపేటలో చోరీ

ఏలూరు క్రైం, డిశంబరు 31 :ఇంటికి రాత్రి వేళ తాళం వేసి ఉదయం వచ్చేసరికి దొంగలు ఆ ఇంటిని దోచేశారు. ఏలూరు శనివారపుపేటలోని దాసాంజనేయస్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న మామిళ్ళ వెంకట నాగ సత్యనారాయణ డిసెంబరు 30వ తేదీ రాత్రి 8 గంటలకు తాళం వేసి సమీపంలో ఉన్న దొండపాడులోని తన తల్లి ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం వచ్చారు. ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని 9 కాసుల బంగారం, అరకేజీ వెండి దొంగలు అపహరించుకు పోయారు. ఈ ఘటనపై ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మంచు కురిసే వేళలో..

పెదపాడు, డిసెంబరు 31 : వారంరోజులుగా తెల్లవారుజాము నుంచి సూర్యోదయం వరకు దట్టమైన మంచు కురుస్తుంది. ఉదయం ఏడెనిమిది గంటలవుతున్నా దట్టమైన మంచు గుప్పెట్లో గ్రామాలు దాక్కుంటున్నాయి. దట్టమైన మంచుతో వాహనదారులు ఇబ్బందులెదుర్కొంటున్నారు. ముందు వచ్చే వాహనాల రాకపోకలు కన్పించకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన చెందుతున్నారు. ఈ మంచు పైర్ల సాగుకు కొంతవరకు నష్టం కలిగిస్తుందని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు.


పెదపాడులో మంచు దృశ్యాలు

మిర్చికి మిచౌంగ్ దెబ్బ



ఎండుతున్న తోటలు
ఆందోళనలో రైతులు
నేలకొరిగిన మొక్కలు
పెట్టుబడి కూడా రాదని దిగాలు

కుక్కునూరు, డిసెంబరు 31 : మిర్చి రైతాంగం కష్టాలను ఎదుర్కొంటున్నారు. పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి కనపడడం లేదు. గత నెల మొదటి వారంలో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఇంకా మిర్చి పంటను వెంటాడుతోంది. క్రమేపీ మిర్చి తోటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట అనుకూలంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన తుఫాన్ ప్రభావం పంటను తీవ్రంగా దెబ్బతీసింది. రాత్రికి రాత్రే 20 సెంటీమీటర్ల వర్షం కురవడం, గాలి వీచడంతో పూత నేలరాలింది. కాయలతో ఉన్న చెట్లు నేలకొరిగాయి. ప్రస్తుతం దిగుబడి తగ్గే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు చీడపీడలు అధికమవ్వడంతో పంటలను రక్షించుకునేందుకు రైతాంగం పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు. అయినప్పటికీ వేలాది ఎకరాల్లో మిర్చి మొక్కలు క్రమేపీ ఎండిపోతున్నాయి. వేరుకుళ్లు తెగులుతో మొక్కలు ఎండిపోతున్నట్టు రైతులు చెబుతున్నారు.

ఆరంభం నుంచి కష్టాలే...

కుక్కునూరు మండలంలో ఈ ఏడాది దాదాపు ఎనిమిది వేల ఎకరాల్లో మిర్చి సాగైంది. గోదావరి తీర ప్రాంతం నల్లరేగడి భూముల్లో ఎక్కువగా మిర్చి సాగు అవుతుంది. గోదావరి భయం ఉండడంతో గత ఏడాది సెప్టెంబరు మొదటి వారం వరకు చూసి మిర్చి సాగు ఆరంభించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. సెప్టెంబరు, అక్టోబరుల్లో వర్షాలు కురవకపోవడంతో మిర్చి మొక్కలు ఎండి పోయే పరిస్థితి ఏర్పడింది. మిర్చి తోటలకు తడులు పెట్టేందుకు రైతాంగం తీవ్రంగా శ్రమించి పంట లను కాపాడుకున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కొత్తగా డీజిల్ ఇంజన్‌లు పైపులు కొనుగోలు చేశారు. కిలోమీటర్ల కొద్దీ పైపులైన్‌లు వేసి తడులు పెట్టారు. వీటి కొనుగోలు కోసం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో దాదాపు రూ.1.50 కోట్లకు పైగా రైతాంగం వెచ్చించినట్టు అంచనా. దిగుబడులు వస్తాయని ఆశించిన సమయంలో మిచౌంగ్ తుఫాన్ పంటపై తీవ్ర ప్రభావం చూపింది. ఇప్పటికే ఎకరాకి కౌలు ధర, ఇతరేత్ర సాగు కోసం ఎకరానికి రూ.2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టారు. ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్ల మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు.పెట్టిన పెట్టుబడులు కూడా రావని రైతాంగం దిగాలు చెందుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



మిర్చి పంట ఆశాజనకంగా ఉన్న సమయంలో తుఫా న్ దెబ్బతీసింది. పూత, కాయంతా రాలిపోయింది. ఎకరాకు ఐదు క్వింటాళ్లకు పైగా ముందే నష్టపోయాం. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

-సోడే రాజు, రైతు-లంకాలపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఉన్నమట్ల కబర్ధి

బీజేపీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పోడూరు, డిసెంబరు 31: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 18రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉన్నమట్ల కబర్ధి కోరారు. పెనుమదంలో సర్పంచ్ తానేటి బాబూరావు అధ్యక్షతన జరిగిన వికసిత భారత సంకల్ప యాత్ర సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభలో బీజేపీ పాలకొల్లు అసెంబ్లీ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు, మండల బీజేపీ అధ్యక్షుడు ఎస్.బదిరీనారాయణరాజు, ఎంపీడీవో డి.సుహాసిని, హౌసింగ్ ఏఈ వెంకట్రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ బుజ్జేశ్వరరావు, ఈవోఆర్డీ ఎం.బలరామరాజు, కార్యదర్శి కొత్తపల్లి సీతారామరాజు పాల్గొన్నారు.

సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



కొడమంచిలి సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రంగరాజు

ఆచంట, డిసెంబరు 31: తూర్పుపాలెం క్యాంప్ కార్యాలయంలో కొడమంచిలి కోఆపరేటివ్ సొసైటీ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సీతారామ్, సొసైటీ మెంబర్ మన్నె సుబ్బారావు, వైసీపీ నాయకులు మన్నె రవి కుమార్, కోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'వైసీపీవన్నీ మోసపూరిత హామీలే'



మోసపూరిత హామీల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పొత్తూరి

నరసాపురం టౌన్, డిసెంబరు 31: వైసీపీ ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్దాలేనని దానికి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలే నిదర్శనమని టీడీపీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జగన్ ఇచ్చిన మోసపూరిత హామీల పేరుతో రూపొందించిన పుస్తకాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. అంగన్‌వాడీ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, నిరుద్యోగులు, యువతకు, రాష్ట్ర ప్రజలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చి అందరిని జగన్ దగా చేశారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవి, పాలూరి బాబ్జీ, వాతాడి ఉమా, భూపతి నరేష్, పొన్నాల నాగబాబు, సంకు భాస్కర్, మల్లాడి మూర్తి, వైఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టెండర్ అయిన పనుల్ని వేగవంతం చేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం టౌన్, డిసెంబరు 31: నిధులు మంజూరై టెండర్ అయిన పనుల్ని వేగవంతం చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆర్‌అండ్‌బి అధికారులతో పెండింగ్ పనులపై సమీక్షించారు. రూ.12 కోట్లలో నిర్మించే కాళీపట్నం- జగన్నాథపురం టెండర్ ప్రక్రియ పూర్తయ్యాయి. రూ.20 కోట్లతో లక్ష్మణేశ్వరం- పీఎంలంక పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రహదారులు నిర్మించాలని ఆదేశించారు.

అన్నసమారాధన

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 31: తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీలో ఆంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ముగింపు సందర్భంగా ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

ఆటపాటలతో అంగన్‌వాడీల నిరసన



పాలకొల్లులో మాజీ ఎమ్మెల్సీ అంగరకు వినతి పత్రం



పెనుగొండలో అంగన్‌వాడీల ఆటాపాటా

పాలకొల్లు టౌన్/ఆచంట/ పెనుగొండ/ నరసాపురం టౌన్/ తణుకు/పెంటపాడు, డిసెంబరు 31: పాలకొల్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద వేతనాల పెంచాలని కోరుతూ నిరసన దీక్ష చేస్తున్న అంగనవాడీలకు ఆదివారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సంఘీభావం తెలిపారు. పార్టీ అధిష్టానం దృష్టికి సమస్యను తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఆచంట కచేరి సెంటర్‌లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఎం జగన్ తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆటలు పాటలతో నృత్య ప్రదర్శన చేశారు. సీఐటీయు మండల కార్యదర్శి వద్దిపర్తి అంజిబాబు, వైట్ల ఉషారాణి, ఖైలే విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, మహేశ్వరి పాల్గొన్నారు. పెనుగొండలో కోలాట, కబడ్డీ, తదితర కార్యక్రమాలు నిర్వహించి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఆవుల శ్రీనివాసరావు, కంబాల ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు పాల్గొన్నారు. నరసాపురం అంబేడ్కర్ సెంటర్‌లో అంగన్‌వాడీలు కబడ్డీ ఆడి నిరసన తెలిపారు. ఆడుదాం ఆంధ్రా అంటూ రెండు టీమ్‌లుగా ఏర్పడి జగన్ టీం సభ్యుల్ని అవుట్ చేస్తూ జగన్ అవుట్ అంటూ నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు త్రిమూర్తులు, కె.పెద్దిరాజు, పి.రాము, రాజేశ్వరి, నిర్మల, విజయకుమారి పాల్గొన్నారు. తణుకులో అంగన్‌వాడీలు రాష్ట్రపతి రోడ్డులో నిరసన తెలిపారు. వసంతకుమారి, రాజకుమారి, కనకదుర్గ, మధుశీల, మణిమాలతి తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ జోష్

నరసాపురం/ఆచంట, డిసెంబరు 31: మార్కెట్‌లో ఆదివారం న్యూ ఇయర్ సందడి నెలకొంది. స్వీట్, బేకరీ, పూలు, పండ్లు, బట్టల షాపుల వద్ద సందడి కనిపించింది. ఇటు కస్టమర్లను ఆకర్షించేందుకు వ్యాపారులు దుకాణదారులు విద్యుత్ దీపాలతో అలకరించారు. స్పెషల్ ఆఫర్లు ప్రకటించారు. 200లకు రెండు మినీ బిర్యానీలు, బిర్యానీకి డ్రింక్ బాటిళ్లు, కేజీ కూల్ కేక్‌ను డ్రింక్ బాటిళ్ల ఇలా ఆఫర్లు ఇచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఆదివారం రావడంతో బిర్యానీలకు మంచి డిమాండ్ ఏర్పడింది. చాల మంది ముందుగానే ఆర్డర్లు ఇచ్చి రప్పించుకున్నారు. ఇటు పూవ్వులు, పండ్ల దుకాణాల వద్ద రద్దీ కనిపించింది.యాపిల్స్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. రాజకీయ ప్రముఖులకు, అధికారులకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపేందుకు బోకేలు ఆర్డర్ల ఇచ్చి రడీ చేయించుకున్నారు.

ఆచంట కచేరి సెంటర్ సందడిగా మారింది. కేక్‌లు పువ్వుల దుకాణాలు, రంగులు దుకాణం కొనుగోలుదారులతో కిట కిటలాడాయి. అలాగే ఉదయం నుంచే బిర్యాని షాప్‌లు కొనుగోలుదారులతో సందడిగా కనిపించాయి. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

పారిశుధ్యానికి కూలీలు

అడ్డుకున్న మునిసిపల్ కార్మికులు

తణుకు, డిసెంబరు 31: మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలు నిజం కాదా అని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల ఆరో రోజు సమ్మెలో అయన పాల్గొని మాట్లాడుతూ జగన్ హామీ ఇచ్చి మాట తప్పడం భావ్యం కాదన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కాగా పోటీ కార్మికులను దించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రభుత్వం చూడటంతో సమ్మెలో ఉన్న కార్మికులు పోటీ కార్మికులను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కార్మికులకు మధ్య కొద్దిసేపు ఘర్షణ జరిగింది. పోటీ కార్మికులకు నచ్చజెప్పడంతో వారు వెనుదిరిగి వెళ్ళిపోయారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పాల్గొన్నారు.

ఆకివీడులో రంగంలోకి పోలీసులు

ఆకివీడు, డిసెంబరు 31: పారిశుధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో ఎక్కడ చెత్త అక్కడే ఉండడంతో వీధులు కంపుకొడుతున్నాయి. దీనితో ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొచ్చి అధికార పార్టీ నేతలు ఆదివారం చెత్త ఎత్తిస్తుండగా పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నేతలు అడ్డుకున్నారు. ఎస్ఐ బత్తిన నాగబాబు, పోలీసులు వచ్చి మాట్లాడారు. మీ సమస్యల మీద మీరు పోరాటాలు, సమ్మెలు చేసుకోండి..అంతేగాని చెత్తను ఎత్తకుండా అడ్డుకుంటే కుదరదన్నారు. జవహర్ పేటలో కార్మికులకు అండగా స్థానిక మహిళలు నిలిచారు. హై-డాక్టర్ వీధిలో చెత్త తీస్తున్న కూలీలను కార్మికులు అడ్డుకోడంతో స్థానికులు వచ్చి చెత్త తీయాల్సిందేనని పట్టుబట్టారు. దీనితో కార్మికులు చెత్త పైనే కూర్చుండడంతో వైస్‌చైర్మన్ చెత్తను తీసుకొని ట్రాక్టర్‌లో వేయడంతో చేసేదిలేక పొట్టిశ్రీరాముల సెంటర్ దగ్గరకు వెళ్ళి రాస్తారోకో చేశారు. పోలీసులు అడ్డుకోవడంతో రాస్తారోకో విరమించి శిబిరంలోకి వెళ్ళి సమ్మె చేశారు.



బండి ముత్యాలమ్మకు ఎమ్మెల్యే రామరాజు పూజలు

మొగల్తూరు, డిసెంబరు 31: తీర ప్రాంత ప్రజల ఆరాధ్యదేవత ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ అమ్మవారిని ఆదివారం ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఆయనకు సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించారు. 2024 నూతన సంవత్సరంలో అమ్మవారి ఆశీస్సులు అందరికి కలగాలని పాడి పంటలు, అష్టఐశ్వర్యాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

9న సంక్రాంతి సంబరాలు

భీమవరం టౌన్, డిసెంబరు 31: జనవరి 9వ తేదీన భీమవరం మెంటేవారి తోటలో శ్రీ విజ్ఞాన వేదిక, వండర్ కిడ్స్, మెంటేవారితోట యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు, ప్రాచీన కళా ప్రదర్శనలు, రంగవల్లుల పోటీలు, విదార్థుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని నిర్వహణ కమిటీ తెలిపింది. సంబరాల సమీక్ష సమావేశం వండర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ అల్లు రామకృష్ణ, వన జాక్షి, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి నిర్వహించారు. జనవరి 9వ తేదీ ఉదయం 8గంటలకు ఈ సంబరాలు నిర్వహిస్తున్నామని, పట్టణ స్థాయిలో మహిళలకు రంగవల్లు పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎం.సీతారాం ప్రసాదు, కే గోపీ వర్మ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య సేవలు

తణుకు, డిసెంబరు 31: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సంయుక్తంగా సంచార శకటం ద్వారా ఆదివారం వైద్య సేవలు అందించింది. నేత్ర వైద్యుడు డాక్టర్ అహ్మద్ హుస్సేన్ తణుకు, కె.సావరం ప్రాంతాల్లో పర్యటించి 18 మందికి ఉచిత వైద్య సేవలందించారు. సంఘ సభ్యులు షేక్ మస్తాన్ ఆర్థిక సాయంతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



ఉండిలోని చర్చిలో క్యాండిల్స్ వెలిగించిన సంఘస్తులు

కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ చర్చిల్లో ప్రార్థనలు

ఉండి, డిసెంబరు 31: పాత సంవత్సరానికి వీడ్కోలు.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండలంలోని ఆయా చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు ప్రార్థనలతో కార్యక్రమాలను ప్రారంభించారు. సంఘస్థులు, యువతీయువకులు, మహిళలు, చిన్నారులు ఆయా పాటలను పాడి దేవుని ఆరాధించారు. కొత్త ఏడాదికి క్యాండిల్స్‌తో స్వాగతం పలికారు. మండలంలోని ఉండి, ఎన్‌ఆర్‌పిఅగ్రహారం, చెరుకువాడ, యండగండి, పెదపుల్లేరు, వాండ్రం, చిలుకూరు, మహదేవపట్నం, కోలమూరు, పాందువ్వ, ఉణుదుర్రు, ఉప్పులూరు, వెలివర్రు తదితర గ్రామాలలోని చర్చిలలో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి అభిషేక పూజలు



పాలకొల్లు టౌన్, డిసెంబరు 31: పాలకొల్లులోని నాగరాజు పేటలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవాలు ముగింపు సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు.

అష్టభుజ లక్ష్మీనారాయణుడుకి ధనుర్మాస పూజలు



పాలకొల్లు టౌన్, డిసెంబరు 29: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పాలకొల్లు చిన్న గోపురంలోని శ్రీఅష్టభుజ లక్ష్మీనారాయణ స్వామికి ఆదివారం పాండురంగ స్వామి అలంకారం చేశారు. దేవస్థానం చైర్మన్ జవ్వాజి పానకాలు, ఈవో పిటి.గోవిందరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అమ్మవారి జాతరకు ఏర్పాట్లు



పెంటపాడు, డిసెంబరు 31: మండలంలోని దర్శిపర్రులో సోమవారం జరగనున్న పుంతలమ్మ ముసలమ్మ జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం చలివిడి, పానకాలు మొక్కుబడులు, రాత్రికి అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

నేటి నుంచి పుంతల ముసలమ్మ ఉత్సవాలు

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 31: తాడేపల్లిగూడెం సీతారాంపేటలోని పుంతల ముసలమ్మ ఉత్సవాలు జనవరి 1 నుంచి 5 వరకు నిర్వహించనున్నట్టు యువ ఫ్రెండ్స్ సర్కిల్ గౌరవ అధ్యక్షుడు రాజాత్రినాథ్ తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, 5న ఊరేగింపు, 10న భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

కొమ్ముగూడెం సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కొట్టు

తాడేపల్లిగూడెం రూరల్, డిసెంబరు 31: కొమ్ముగూడెం సొసైటీ క్యాలెండర్‌ను మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు. సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, డైరెక్టర్‌లు కామన చంద్రరావు, పత్సా అంజిబాబు, సీఈవో సీహెచ్ కృష్ణశర్మ పాల్గొన్నారు.